

విశాలాంధ్ర

వ్యాసావళి
ఆదివారం
ఆగస్టు 17

రోజు రోజుకీ రోజులు విషం కక్కుతున్నాయి. ఏ మార్గంచూసినా భయంకర వార్త తెలుస్తూంది. ఎటు చూసినా భయం విశ్వరూపంగా నర్తిస్తూంది. నెత్తిమీద నీడ కిసితో బుసకొడుతూంది. పరిస్థితి పగబట్టిన పాములాగా పడగవిప్పి ప్రతి ఇంటి గడప ముందూ అడుతూంది.

ఈ విషాద వాతావరణం ఆమెను తల్లడిల్లచేసింది. కడుపులో కనపడని శోకం శూలాలతో పొడిచివేధించింది. కొండంత దిగులు ఆవహించి కుంగతీసింది. మనసు పట్టింది. పచ్చి మంచి నీళ్లు త్రాగి పదిరోజులయింది.

వూళ్లో ఆడవాళ్లంతా బ్రతిమాలారు. ప్రాధేయపడ్డారు, ప్రార్థించారు. ఆమె లేవలేదు.

మనవాళ్లంతా పలువిధాల చెప్పి చూశారు. నచ్చచెప్పడానికి తమ తెలివీ, అనుభవం కూడగట్టి కథలు చెప్పారు. ఆమె వినలేదు.

పెద్దకొడుకు నెత్తిమీద నోరు పెట్టుకొని కొట్టుకున్నాడు. పసిపిల్ల వాడిలాగా ఏడ్చాడు. అన్నం మానేశాడు. తానూ మంచం ఎక్కి, ముసుగు తన్ని ఖీమ్మించుకుపడుకున్నాడు. ఆమెహృదయం కరగలేదు. కనికరించలేదు.

పొరుగూళ్ల ప్రజలు పరామర్శించను వస్తున్నారు, పోతున్నారు, ఎడతెరిపి లేకుండా.

ఆమె మంచం దిగలేదు. అన్నం ముట్టలేదు. కన్నెత్తి చూడలేదు.

హఠాత్తుగా పగవాడిపైన పడుతుమా? భయపడి, గుండెలు జారి, ముఖంవాడి, కాళ్ళు చల్లబడి, వేడి కరిగి, వెలుగు వెలవెలపోయి – క్షీణించి పడిపోయింది పొద్దు. పేటకాడు వెంటాడి తరుముతున్నట్లు, బెదిరి, జడిసి, పారిపచ్చి చీకటి ఇంట్లోదూరి చిక్కగా పడుక్కుంది.

కన్నతల్లి మరణశయ్య నలంకరించినట్లు కాపురానికోడు బావురుమంటోంది. కన్న కొడుకును – ఆకలిగొన్న బెబ్బులిలాగ మృత్యువుపైన పడి, పడేసి, చీరి, కక్కి, కొరికి, చప్పరించి మింగుతున్నట్లు కలలుగంటోందామె.

బి. ఏ. చదివి, దొరకూర్చుని చేసుకొని, తహశీల్‌దారు వుద్యోగంచేస్తూ [redacted] వాళ్లతో, కార్లతో, ఆఫీసర్లతో, కోటిమాటలకోసం ఎదురుచూసే ఆశ్రిత కర్గంతో, జనంతో, ఇల్లు తిరుణాల చేస్తే చూద్దామని ఎంతగానో వుర్విళ్లూరింది! భగ్నతలేనిలోటు, బాధ, కొరత ఈ కొడుకు లేకపోతాడనిఆశతో అమిత ప్రేమతో, గారాబంతో పెంచింది. అతని చుట్టూ తన భవిష్యత్తు పాడుచేసి, రకరకాల నాయపోసి, నీరు కట్టి పెంచింది.

ఆ ఆశ అలానే కొన్నాళ్ళు తీగ పాగి, చివుళ్ళు తొడిగి, ఆకుపట్టి, రెమ్మలతో, కొమ్మలతో శోభాయమానంగా ఎదిగింది. మొగ్గ పుడుతోంది. పువ్వు విచ్చడానికి నొప్పులు పడుతోంది. ఆమె పిచ్చిగా చూసింది. పంతరసించింది. కాని ఆ విచిత్రమైన పువ్వూ, సౌరభం, స్వప్నంలో చూచినవి కావు. ఆందోళన చెందింది. పదిమంది నడిగిచూసింది.

చదివే మెట్రిక్లేషన్ పదలి, ఊళ్ళల్లో ఉపన్యాసాలుచేస్తూ, పార్టీ ప్రచారం చేస్తూ, సంఘాలు పెడుతూ సర్కారుమీద 'డీ' అంటే 'డీ' అని తలపడ్డాడని విని భయపడ్డది. పిలిపించింది ఆత్రంగా, ఆర్రంగా అడిగింది.

"ఇదేమిటి బాబూ! పద్దెనిమిది ఏళ్ళు సరిగా నిండని నీకు సంఘాలెందుకు? ఉపన్యాసాలెందుకు? చదివిస్తుందిందుకేనా? నువ్వేదో పెద్ద ఉద్యోగం చేసి ఉద్ధరిస్తాడనుకున్నా! ప్లీడరీప్యాసయి పేరు ప్రతిష్టలు తెస్తాడనుకుంటే ఇప్పుడే పోకిరీగా తిరుగుతున్నావా! మీ బాయన పోయినప్పటినుండి పడ్డబాధలు చాలక ఇంకా ఇబ్బందుల్లో దిగి చెడతావా? మనకు సంఘాలు చట్టుబండలు వద్దు. మన మెంత, మన తాహతెంత, సర్కారుతో పోట్లాడడానికి? నా మాట విని చదువు, లేదా క్షుభంగా ఇంట్లోవుండు .....ఏమంటావు?"

"ఎందుకమ్మా, అలా భయపడతావు? మంచిపని చేయడం కూడ తప్పా? నేను చేసే పొరపాటేమిటో చెప్పి తర్వాత అను."

"నాకు ఇవన్నీ తెలియవు. నీవు ఛదువు వదిలేశావా?"

"వదిలేశా."

"నిజంగా బడికెళ్ళడం లేదా?"

"వెళ్ళడం లేదు"

"ఎందుకని?"

"వెళ్తే అరెస్టు చేస్తారు. అరెస్టంటే ఏమిటో తెలుసా, కొట్లో పెడతారు. కొడతారు. పెద్దశిక్ష వేస్తారు"

"ఏం తప్పు చేశావని?"

"నిజాం నవాబు రాజ్యంలో తప్పు చేయాలమ్మా దండించడానికి, పగిరుంది చేలు కోరితే చాలు, వాడి తల తీసేసినంత పని చేస్తారు.

"మనకెందుకు నాయనా అంత పెద్ద రాజకీయాలు! తాతలనాటి మంచి అరకదున్నుకొని, భూమాతను నమ్ముకొని బ్రతికేవాళ్లమే! లేని పోని చెతలు ఎందుకు తెచ్చి పెడతావు? ఈమాయ లేని బతుకు మెడకు తగిలించుకున్నావేం? పెద్దోళ్ళని పైఅధికారుల దగ్గరకు పంపిస్తా. మే మిద్దరం వాళ్ళ కాళ్ళ చేళ్ళబడి నీ మీద నేరం రద్దుచేయిస్తాం పదివేలు ఖర్చుపెట్టియినా. నీకు వచ్చిన ఫరవాలేదు, యింటి దగ్గర వుండు నాయనా"

"యిది నీవు చెప్పాల్సిన సలహా కాదమ్మా! అన్నీ తెలిసిన దానివి, కష్ట సుఖాలు కాచి కడపోసిన దానివి, అన్యాయం, అక్రమం చూస్తే తరిగి కన్నీరవుతావు. దౌష్ట్యందౌర్జన్యంచూస్తే పడి ద్రవిస్తావు. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి తెలుగుగడ్డ సర్వం పరిత్యాగం చేస్తోంది. నా వంతు చేయొద్దా?"

నీవుచెప్పేది నాకు అర్థంకాకడం లేదు. నవాబును ఎదిరించేవుత్తా మనకు లేదు. మనకున్నది పదిమందికి పెడదామంటే నేను కాదనను. ఆసింహాన్ని కైనా మనకుతోచింది యివ్వమంటే, ఇచ్చేద్దాం. నీవుపోయి కానరానీయల్లా కడగండ్లపాలవుతావంటేనుకారాంపప్పకోను. మనశేంఖర్మరా, కూటికిలేని వాళ్ళకుమల్లే నానాఅగచాట్లు పడటం ఎన్నడూ ఎరగంమేం, ఇలా చాటుగా తిరగడం. ఇది మన వంశమర్యాదకు తగనిపని."

"అయితే అమ్మా, నామీద కత్తి గట్టిన పగవాడి కాళ్ళమీద పడమంటావా? ప్రజలకు, మిత్రులకుయిచ్చిన వాగ్దానాలు గాలికి అప్పజెప్పమంటావా? తల్లివంటి కమ్యూనిస్టుపార్టీకి ద్రోహం చేయనా? ఎందరో తమ సర్వస్వం త్యజించి, రక్తం చిందించి, ఆత్మబలిదానంచేసి, అగ్నిపరీక్షలకునిలిచి ఎర్రజండాను నిలబెట్టారు. నేనీవాడు ఆజెండాకు అప్రతిష్ట, అపకీర్తి తీసుకరానా? నీవు వీరమాత కవుతావనుకున్నా! పదిమందికి ఆదర్శమవుతావనుకున్నా! నాకు పిరికిముందుపోని నిద్రోహిగా ప్రజలనోళ్ళల్లో పడమంటావనుకోలేదు. తక్షణం రకు శత్రువుకు నేను సింహస్వప్నం. రేపునేను వాడికి వేళకోళం...ఏమంటావు?"

ఈ వాక్కుతో ఆమె అభిమానం దెబ్బతిన్నది. మంచితనం జాలువిప్పి విజృంభించింది. మాటయిస్తే తిరగడం కలగొట్టి మెలేసినా ఆమె సహించదు. శక్తి వున్నా లేకపోయినా కలహానికి కాలుదువ్వేవాణ్ణి చూసి పారిపోవడం ఆమె కలంలో లేదు. ఏదో తప్పు చేసినట్లు నిలువెల్ల దహించుకుంది.

"నీ యిష్టంరా! నీకు ఎదురుచెప్పను. మాట యిస్తే తిరగటంకంటె మహాపాపం వేరలేదు. నీవు చేరిన పార్టీకి అగౌరవం తీసుకురావద్దు. అన్యాయంగా మనమీద కత్తికడితే, వాడెంతో గొప్పవాడైనా ఎదిరిచితీరాల్సిందే! ... కాని నీమీద కొండంత ఆశపెట్టుకున్నా! అందలమెక్కిస్తాననుకున్నా నీలో స్వర్గం చూద్దామనుకున్నా జీవితంలో సుఖం ఎలాంటిదో ఎరగను. నీ పుట్టుకతో మీ నాయనపోయాడు. అంతా వెతల బ్రతుకే. పెద్దవాడున్నా లేడట్లే. అన్నీ నీవే. అంతా నీకే కోరి ధారపోశాను. నీవు నాకు తెలియని దోవ తొక్కుతున్నావు. అర్థంకాని మాటలు చెపుతున్నావు. ఈ దారి ఎక్కడికి తీసికొస్తుంది....." ఆమె మాట్లాడలేకపోతోంది. అతన్ని దగ్గరకు తీసుకుంది. జాలిగా కళ్ళు బాష్పబిందువుల్ని జలజలా నీళ్లు కారుస్తున్నయి. వస్త్రం నులిపెచ్చ నవుతోంది.

"అలా ఆశీర్వదించమ్మా! నీవేం భయపడక్కరలేదు. నా కెలాంటి అపాయంరాదు. నీవు పూజించే పురాణ పురుషులు తొక్కిన, చూపిన మార్గమే అనుసరిస్తున్నా. ఆపనే చేస్తున్నా. నీకెప్పుడూ, గౌరవం, కీర్తితెస్తాను. దోవ కొత్తదైనంతమాత్రాన అనుసరించరాదనీ, అనుమానించాలనీ ఎక్కడుందీ.

"సరే నాయనా, వెళ్లిరా" అంది అకస్మాత్తుగా, ఆలోచితంగా.

సహజంగావున్న మానవత్వం, మంచితనం తోడుతోడుగా వచ్చి ఆమెను వప్పించాయి, అతని మార్గం మరిచిదని చెప్పించాయి. ఇంట్లోవున్న డబ్బు యిచ్చి సాగనంపింది.

ఎప్పుడూ నమస్కరించని అతను, ఆమె పాదాలు స్పృశించాడు. ఎప్పుడూ కన్నీరుతో విడ్కోలుఇవ్వని యివ్వకూడదనుకునే ఆమె, కన్నీటి ఏటిలో అతన్ని ప్రయాణంచేసింది.

ఆమెకు అతను చెప్పింది, చేయదల్చుకుందీ సంపూర్తిగా అర్థమయి అంగీకరించిందని చెప్పలేం. అతనప్పటికే విద్యార్థి నాయకుడనీ, నల్లగొండ తాలూకా పార్టీ నిర్మాతనీ, అతనికోసం ప్రభుత్వం సర్వశక్తులు కేంద్రీకరిస్తుందనీ ఆమెకు పూర్తిగా తెలుసునని అనలేం.

ఆమె కడుపుపండిన రెండు ఫలాలలో మొదటి పండు వున్నా లేనట్లే. ఈ చిన్న కొడుకే ఆమె సర్వస్వం. అతని వాక్కు వేదవాక్కు. అతనామె వేయినోములపంట. అతనికి ఎదురు చెప్పడం ఆమెకు చేతకాదు. డబ్బు నీటిధారగా ఖర్చు పెడుతుంటే అదేమిటి అని ఎరుగదు. దోసిళ్ళతో అందించింది. ఆ డబ్బు చదువులో, సంఘానికో ఆమెకు తెలియదు. అతని నిజాయితీపై అచంచలమైన విశ్వాసంవుంది. అతని మీదున్న ఇంత వెర్రివ్యామోహం, ప్రేమ ఆమె సహృదయాన్ని ఆక్రమించి అంతకుముందు ఆశ్రయించి ఆదరించిన ఆశను తుడిచేసి-అతన్ని సమయంలో ఆశీర్వదింపచేశాయి.

నెలలుగడిచాయి. ఎన్నో మార్పులు వాతావరణంలో లీనమవుతున్నాయి. అతను మళ్ళారాలేదు. ఆమె అతని కోసం పడిగాపులు కాసింది. కళ్ళు కాగడాలుచేసి ఎదురుచూసింది.

వూళ్లోవున్న జమీందారు భూమి కూలీరైతులకు పంచాడు. చుట్టూ గ్రామాలలోవున్న దేశముఖ్ పాలం పేదలకు పంచివుచ్చాడు. జమీందార్లు రాజీకివచ్చి భూములు, ఆయుధాలు, ధనం-అతనికి అప్పగిస్తున్నారు. కర్ణం, మునసబులు శాంతియుతంగా దస్త్రాలు అతనికిచ్చి, ఉద్యోగాలకు రాజీనామాలు యిస్తున్నారు. ఊరూరా ఎర్రజండా ఎగురుతోంది.

కొల్లగొండ తాలూకాలో నిజాం ప్రభుత్వం అంతమయింది. పన్నులు కూడ వసూలు చేయడంలేదు. ప్రభుత్వానికి పలికే దిక్కులేదు.

మిలిటరీ ఎన్నివుచ్చులేసినా అతను విచ్ఛిన్నం చేశాడు. రజాకార్లు అతని పేరుచెపితే నిద్రపోరు. అతని మెరుపు దాడులు ప్రభుత్వయంత్రాన్ని స్తంభింపచేసినయి. ఆతాలూకా పంచాయితీ ప్రభుత్వానికి అతను నాయకుడు.

ప్రజలకు అతను ప్రాణం. ప్రజలు పూలతో పూజిస్తారు. కనురెప్పల్లో దాచిపెడతారు. అతను చెపితే అసాధ్యం సాధ్యమవుతుంది. అపూర్వ సృష్టి కొనసాగుతుంది.

ఇదంతా ఆమె కళ్లారా చూసింది. అనేకులు చెప్పగా విన్నది. అంత గొప్ప కొడుకును కన్నందుకు పుప్పొంగింది. తమ్ము ప్రజలు కన్నతల్లిగా చూసేది తన కొడుకు మీది భక్తివల్లె!

ఒక రోజు అకస్మాత్తుగా ఎవరో వచ్చి అతని దగ్గరికి తీసికొచ్చారు. జాడగానే నిలువెల్లా నీరయి భోరున ఏడ్చింది.

"ఎందుకు నాయనా నీకీ అవస్థలు?" అడిగింది ఆవేదన ఆపుకోలేక.

"ఆమాట అనటం తప్పుకదూ!" పసిపిల్లకు చెప్పినట్లు సమాధానమిచ్చాడు.

"తప్పునాయనా, నిజంగా తప్పే! ఆ క్రూరుల్ని ఎన్నికష్టాలు వచ్చినా హతమార్చాల్సిందే" అన్నది.

"....."

"వెళ్ళన్నా చేసుకో నాయనా, నేను చూసి చనిపోవాలనివుంది"

"విప్లవం జయించిన తర్వాత పెళ్ళి చేసుకుంటాను."

"నన్ను ఎలాహింసపెడుతున్నారో మాశావా?"

"నా కన్నీ తెలుసు నమ్మా, అది నీవంతు త్యాగం."

ఆ వాక్యం ఆమె హృదయంలో అమృతం వర్షించింది. తన కొడుకు పూర్తిగా మారి మహాపురుషుడులాగా దివ్యతేజస్సుతో కనపడ్డాడు. హింసాకాండతో గట్టిపడి కక్షసంకల్పానికి వచ్చింది. అప్పుడెచ్చి అయిదు వేలు పంపించింది. "విశ్వం ఎటు పోయినా, పిడుగులు నెత్తిమీద పడుతున్నా వెన్ను చూపకు, మార్గం తప్పకు" అని కబురు చేసింది.

"అన్వేషణ"

రచన:
"యమ్. యస్. శర్మ"

ఎక్కడికా పయనం?
ఎందుకు ఆ తొందర!
నిరుద్యోగ మార్గంలో
శీతల శిథిల రాస్తాలో
విషాదాంత పథచ్ఛాటిలో
ఎక్కడికా పయనం?
ఏమా తొందర?
ఒక పూటకు గతిమాలి
శుష్కించిన శరీరాలు
విడచిన – నిట్టూర్పుల
వడ గాలులలో
ఎక్కడికా పయనం?
ఎన్నటికా నిరంతర
యానపు అంతం?
నీ వెక్కని గడపలేదు
నీ వడగని యిల్లులేదు
నిదురలేక – వ్యవధిలేక
అంతులేని – ఈ సాగర
మీదే శక్తిలేక
పోతా వెక్కడికోయ్?
ఎంత దనుక ఆ పయనం?
ఎందుకు ఆ తొందర?
మానవ సమాజ మేస్థితినున్నదో
తోటి సోదర సమూహ
మే రీతిని, గడుపుతున్నదో,
విచారించు వ్యవధిలేక
దొరకని వుద్యోగానికి,
ఎందుకు ఆ పయనం?
ఎంతదనుక ఈ యానం?
భుగభుగమని మండుతూన్న
భూత భోంతరాళంలో
కి సలయాలు చిగిరించని
మోడుమ్రాకు ఛాయల్లో
ఎండమావుల తేటనీటికి
ఎందుకు ఆ పయనం?
ఏమా ఆతృత!
నీ ప్రభుత్వం
నీ కిచ్చిన అపూర్వ
బహుమానం!
ఈ నిరుద్యోగం!!

ఈ నిరాహారం!!
అశోకుని ధర్మరాజ్యం
ప్రజాస్వామ్య ప్రభుత్వం
వృత్తి దొరకదు
పని ఇవ్వదు
ఈమాట నిజం
నీకు దొరకదు
బ్రతుకుబాట!
నీ వెన్నెన్నో కలలను కని
ఆచరించు యత్నంలో
మగ్నుడవై
రక్తపు కాసారం
పొడి ఆరిన మరునాడు
నీ వనుకుంటావ్
వృథా ప్రయాసమని
అది తెలిసిన మరుక్షణం
నీ ప్రాణం నీబాందినుండి
తెలియకుండ జారుతుంది.

♦ ♦ ♦

అన్నం కోసం
నీ నరచిన అరుపులు
శాంతికి నీ వెచ్చించిన
రక్తపు గీతావళి
లోకపు అట్టడుగున
గుడిలోపల పదిలంగా
వాపోతున్నయ్!

♦ ♦ ♦

ఎక్కడికా పయనం?
ఏమా తొందర?!
[illegible]
ప్రజలు, పాపం
అన్నం కోసం
'క్యూ'లో నిలబడ్డారు–
అసంతృప్తి అనిలంలో
నిరాశాజ్వాలలో
నశియించకు మానవుడా
అసలీ సమాజాన
ఉన్నది 'చితి'
దానికి – నీ సంఘర్షణ
ఒక విరుగుడు!

"అడివంత ఇల్లు దోచి, కూలగొట్టి, తగలబెట్టి, దున్ని, దొన్నలు చల్లితే భాదపడ్డానా! కొప్పుకట్టుకొని తన్నిలాగి, నానా మాటలు అని నడివీధిలో పడేసి, యీడ్చి చితకగొడితే చింతించానా! నా గౌరవానికి గొప్పకూ చిహ్నమయిన నాలుగు అరకల పొలం, ఎడ్లు, అలమంద, గేదెలు ప్రభుత్వం స్వాధీనంచేసుకుంటే దుఃఖించానా! పరపంచట్లో తలదాచుకుంటున్నందుకు అవమానంతో కాలానా! గొప్పగా పుట్టి పెరిగిన వూళ్లో కటికి దరిద్రురాలుగా బ్రతుకుతున్నందుకు అభిమానంతో కుల్లిపోయానా! అనుదినం వచ్చే పోలీసు, పోయే రజాకారుమూకా పరాభవిస్తే సహించలేదా! ఇన్నాళ్ళూ ఎంత గరళమయినా త్రాగాను ఒక్క ఆశతో. ఆ ఆశకూడ మునిగితే ఎలా" అని వెర్రికేకవేసి ఆమె లేచింది. దగ్గరున్న పెద్దకొడుకు,బంధువులు వచ్చి "ఏమిటని" అడుగుతున్నారు.

"తర్వాత వస్తాం. మీరు ఏమీఅనుకోకండి. చాల అర్జెంటు పని మీద వస్తున్నాం అన్నానికి అక్కడికెళ్లాలి. అక్కడ సిద్ధం చేసి వుంటారు. తప్పకుండా రెండు మూడు రోజుల్లో వస్తాను" అంటాడు కమాండరు.

"కాస్త 'చా'అన్నా తాగిపోవాలి"

"సరే" మెత్త బడ్డాడు కమాండరు. పూరగింపుతో, భాజ భజింత్రీలతో దళాన్ని వూళ్లోకి తీసికెళ్లారు.

దున్నే అరకలు వదలి రైతులు, కాపలాగాడ్లు విడిచి కుర్రవాళ్లు, పీకుతున్న గడ్డివదలి పల్లె పడుచులు, చేస్తున్న పని విడిచిపెట్టి కూలీలు వూళ్లోకి పురికి వస్తున్నారు. పొలాల నుంచి దళాన్ని గౌరవించడానికీ, సత్కరించడానికీ, నమస్కరించడానికి.

ఇల్లిల్లూ తల్లిలా ఆశీర్వదించింది, చెల్లిలా ఆహ్వానించింది. వీధివీధి ఆత్మీయంగా పొదాలు హత్తుకుంది. ప్రజలు పసిపాపల్లాగా పల్కరించారు. ప్రాణమిత్రుల్లాగా స్వీకరించారు.

ఊరు ఉదధిలా పొంగింది. సంతోషము చల్లని, తెల్లని మబుగై దళం కాళ్ళు మెల్లగా కదుగుతూంది. ఆనందోత్తుంగ తరంగం విరిగి వారి తలపై పడుతూంది — వెచ్చగా.

"పోలీస్!"

"రజాకార్లు!"

"గుర్రాల దళాలు!"

"తప్పుకోండి!"

"వ్యాపులు!"

"జాగ్రత!"

"మిలిటరీ!"

"కమాండరు భద్రం!"

"గుర్రాల దళాలు!"

ఊరు వూపిరి పీల్చుకోవడం ఆగింది. ఊరిమీద పెద్దపులులు పడ్డాయిగజగజలాడింది. కంపించింది. గగ్గోలు పడ్డది. కనపడ్డ చాటుకోటులో, దొరికిన మడుగులో, అందిన రహస్యంలో, రహస్యంగా కదుక్కుంది. నిశ్శబ్దంగా, నిరూపంగా తలదాచుకుంది.

ఎటు చూచినా ఏడ్పులు, పెడబొబ్బలు, రోదన, వేదన, హాహాకారాలు. కొమ్ములు చిరికే చప్పుడు. వీపులు పగిలే ధ్వని. అవమానంతో ఆక్రందనచేసే అభిమానం. అభిమానంతో ఆత్మహత్యకు పూనిన అమాయక హృదయం. ఇటు కూడబెట్టుకున్న కోరికలు పూపిరి కదులుతున్నాయి. అటు కష్టార్జిత ఆస్తులు నీడిపోతున్నయి. నిండు గృహాలు, గుడిసెలు, ఇళ్ళు మంటలలో ధ్వంసమవుతున్నయి. బంధీకృత గ్రామం రోమంతో పోతుంది.

రజాకార్లు వూరు దోస్తున్నారు. స్త్రీలను అవమానిస్తున్నారు: ఆశ్వదళాలు వూళ్ళోనుంచి బయటికి, బయటి నుంచి లోపలికి ఈ గమనపోనీయడం లేదు, రానీయడంలేదు. మిలిటరీ దళం కోసం గడప గడప గాలిస్తోంది.

వూళ్లోవున్న స్త్రీలను, పురుషులను పిల్లలను ఊరిబయటకు తోలుకొచ్చారు. గొర్లమందలాగ. వాళ్ల వుత్తరీయాలతో ఇద్దరిద్దర్ని కలిపి పెడరక్కలు విరిచి కట్టారు. పదిమోపుల చింతబరికెలు, ఈతమత్వలు నాట్లు, లాఠీలు, బడితెలు బాణాకర్రలు తెచ్చారు. ఒక్కడూ దళంలో ఎవరెవరుండీ, ఎక్కడుండీ చెప్పడంలేదు.

"దళం ఎక్కడుందిరా?"

" — — — "

"దళంలో ఎవరెవరున్నారురా"

" — — — "

"మీ చావుకొచ్చింది ఇవాళ. నన్నెరుగుదురా మీరు. నిలువునా చంపిపారేస్తా. మర్యాదగా ఎవరెవరు వూళ్లోకి వచ్చారో, ఎక్కడున్నారో చెప్పండి. లేదా మిమ్మల్నందర్ని నట్లు లకుమల్లే కాల్చిపారేసి ఇక్కడ బూడిదపెట్టిస్తా." అన్నాడు నిప్పులు కక్కుతూ యినస్పెక్టరు. "వెంకటరెడ్డి ఎక్కడున్నాడురా,"

"మాకు తెలియదుబాబూ——"

"బాగా తగలనీయండిరా, ఇట్లా చెప్తారా ఈనాకొడుకులు-కండకండ తరిగి, కీలుకీలు తీసి తప్పులు పొయ్యాలి."

వెంకటరెడ్డి దళం వూళ్ళోకి వచ్చిందనే ఆచూకితోనే ఇంత అట్టహాసంగా మిలిటరీ వచ్చింది. పొద్దు నెత్తిమీది వుందా?"

కొచ్చింది. జరిగే హింసాకాండకు సాక్షిగా. ప్రజలు యమయాతనపడుతున్నారు. తీవ్రంగా రోదిస్తున్నారు. కాని పెదవు కదల్చడంలేదు. ఇంతలో నలుగురు దళ సభ్యుణ్ని పట్టుకొచ్చారు వాళ్ళు నెత్తురుమరదలయ్యేటట్లు హింసించారు. ఒక్కమాట బయటకిరాలేదు. ఇన స్పెక్టరు నిరుత్సాహంతో, నిరాశపిచ్చితుక్కిలా చిందులు వేస్తున్నాడు.

రజాకార్లు, గుర్రాలదళం, మిలిటరీ మళ్ళీ వూరిమీదపడ్డారు. క్రిస్టియను, పాలెంలో అడుగుడుగూ పొడిచి చూశారు ధరణి గడగడవణుకుతూంది.

"లే, లంజాకొడకాలే" అని ఫోటీమన' రోలితో అతని నెత్తిమీద బాదారు. "అబ్బా..." అని లేచాడు. అతను మిద్దెమీద చూరులోనికి పడుతున్నాడు. తలపగిలి నెత్తురు ధారకట్టి ముఖం, మక్కుతడుపుతూంది. చేతులు వెనక్కి విరిచికట్టారు. కేలుమీదపడేసి గొర్రెపిల్ల నీడ్చినట్లు యీడ్చుకెళ్ళారు. ఒక్కిన దళ సభ్యులు, చితుకుతున్న వేలాది ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. అల్లాడిపోయ్యారు. ఆక్రందన చేశారు.

ఇనస్పెక్టరు ఉత్సాహంతో, ఊగి పడబోతున్నాడు. అతనికైకి దూకాడు చెళ్లున చెంపకిపెట్టి కొట్టాడు.

"చెప్పు, నీ పేరేమిటి?

"వెంకటరెడ్డి" అతనీరసంగా అన్నాడు. ఆసలే జ్వరంతో నలిగి, నలిపివున్నాడు. కోలులోలేదు కులాసా లేదు. తలపగిలిన బాధకతోడు, వీపు కొట్టివున్న ఓపిక; సత్తువ పీల్చాడు.

"నిజంగా చెప్పరా, లంజాకొడకా, మీ ఇంటిపేరేమి?" "పసుమారి వెంకటరెడ్డిని రా బజ్మాష్"

"నిజంగా" నిశ్చేరపోయి ఇనస్పెక్టరు కుర్చీలో అమాంతంగా కూలబడ్డాడు. వెంకటరెడ్డి రెక్కలు విరిచి కట్టిన పాపలాగా పడిపోయాడు. కళ్ల ముందు ఏదో దృశ్యం తిరుగుతూ మరణ వేదనను మరిపిస్తూంది. తన చుట్టూ తాను అపారంగా ప్రేమించిన కీర్తించిన ప్రజానీకం కన్నీరు కుక్కుకుంటోంది. తాను నిత్యంవడిచే బొన్నచేలు, దోవలు దిగులుగా చూస్తున్నయి. కనుచూపు మేరలోవున్న కాసనగోడు తాను పుట్టి పెరిగిన గ్రామం – ఈ వుదంతం తెలియక వుల్లాసాంగానే వుంది.ఆఖరి ఘడియలు స్పృశిస్తున్నాయి శత్రువుకు ఆయుధాలు చిక్కలేదు. అందరూ దొరకలేదు. అదీ సంతోషించాల్సిన విషయం జాస్థానాన్ని నేనెరగని ఏ మహావీరులాక్రమిస్తారో? బాబాధ్యతలు పూర్తిచేయకుండానే పోతున్నా! ఢిల్లీ, అ. భా. విద్యార్థి మహాసభలో, కాకినాడ సభలో వాగ్దానం చేసిన – ఆ యువకిశోరాలు కన్న కొరత తీరుస్తారు! ఈ విప్లవపోరాటం, ప్రవాహాలై, ప్రళయసముద్రాలై నిజాం నవాబును మింగుతాయి! విప్లవమాడకుండా పోతున్నా! అదే విచారం!.....

"ఏమిట్రా ఆలోచిస్తున్నావు, లే" అంటూ ఖచ్చి తన్నాడు. బుర్రమీసాల ఇనస్పెక్టరు.

"ఏమీలేదురా, మీ గోరీ కట్టకుండానే పోతున్నానే అని" "ఇంకా వైద్యం దిగలేదన్నమాట!"

"నేనుపోతే నాకు బాధలేదు-నీవు సంతోషపడ కూడదు కూడ. నేను మధ్యలో వదిలినపని పూర్తిచేయడానికి అనంత ప్రజాకోటివుంది"

"ఇప్పుడు నిన్ను ఏమిచేస్తానో తెలుసా?" భయంకరంగా ఇనస్పెక్టరు

"కాల్చి చంపుతావు" నిశ్చలంగా నవ్వుతూ, నిర్లక్ష్యంగామాస్తూ అతను.

"భయంలేదా?"

"ఆమాట ఇంతవరకు వినలేదు. ఈజీవితంలో అదెలాంటిదో చూస్తాననే నమ్మకంకూడలేదు"

"నీవింత పెద్దనాయకుడివి నిన్నెలా చంపుతాం? నీవు ఇక్కణ్ణుంచి పార్టీతో సంబంధంలేకుండా వుంటానంటే ఇప్పుడే వదిలెడతాం"

"నేను నిన్ను ప్రాణభిక్ష పెట్టమని అర్థించటంలేదు. నన్ను చంపమని కోరుతున్నా. నీవు నన్ను కనికరించి వదిలినా, ఇంకేదోకుట్రతో విడుదలచేసినా నేను మళ్లీ దళాలకు నాయకత్వం వహిస్తాను. నీప్రభుత్వాన్ని వెంటాడి వేధిస్తా. మిమ్మల్ని తరిమితరిమి పొడిపెడతా నీప్రభుత్వ భవనంపై ఎర్రజండా ఎగరేసిందాకా నిద్రపోను. ఇదినాప్రతిజ్ఞ, గమ్యం" ఇలా చెపుతూ వెంకటరెడ్డి ధగధగా మెరిసిపోతున్నాడు. తలపగిలి మడుగుకడుతున్న రక్తం, వంటిమీదపడ్డ దెబ్బలు పెడుతున్న బాధకు తట్టుకోలేక తలూంచి కవరుల్యమైన అతనిదేహంలో తెలియని విద్యుత్తు ప్రవహిస్తోంది. జాజ్వల్యమానంగా వెలుగుతున్నాడు.

"ఇంకామీకు జయిస్తానుపే నమ్మకవుందా?"

"తప్పకుండా కొన్ని నెలల్లో. అదీ వేళ్ళమీద లెక్కపెట్టొచ్చు. ఒకడు పడిపోతే వందమంది ఉదయిస్తారు. ఒక వీరుడు రాలితే వేయిమంది అతని స్థానం ఆక్రమించి, అవిశ్రమిస్తారు. గాయపడేకొద్దీ విప్లవం అప్రతిహతంగా ప్రవర్ధమానమవుతుంది. చావూకా, అపజయానికి విప్లవం శత్రువు! మీరెంత దుర్మార్గానికి దిగజారితే, ఎంత రక్తం గ్రోలితే అంత త్వరగా విప్లవం. ఇస్తుంది మీదివాళ్ళకోరు ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయడం రోజుల్లో పడ్డది..."

"ఇక నోరు మూయి! నీ వుపన్యాసము చాలించు. ఇప్పుడు ఏమి చేశుతుంటావు?"

"ఖతంకర్‌దేవ్" అతను సింహగర్జన చేశాడు.

"ఏమన్నా చెప్పుకుంటావా?"

"నా తల్లిదండ్రులైన ప్రజలారా, విప్లవం జయిస్తుంది. ఈ ప్రభుత్వం పతనమవుతుంది. భవిష్యత్తు మీది. ప్రభుత్వం మీది. పరిపాలకులు మీకు. మీ ధర్మాన్ని నిర్వర్తించండి. యెన్ని కష్టాలొచ్చినా, గండకత్తెరలో వుండాలని వచ్చినా పార్టీకి అండదండగా వుండండి—"

"ఇక ఆపు — నడువు"

పదడుగులు మృత్యువు తాళను వెళ్లే సోక్రటీస్‌లాగా ముందుకు నడిచాడు.

"వెనక్కి తిరుగు"

"ఇదిగో రోమ్ము కాల్చుకోరా బద్మాష్" అని వెనక్కి తిరిగి రోమ్ము మీది చొక్కా బర్రున నోటితో చించి పారవేసి నిలబడ్డాడు.

"ఢాం,—ఢాం,—ఢాం—"

"కమ్యూనిస్టు...పో...ర్టీ జిం... దా...బాద్"

"ఇదిగోరా ఎర్రజండా, నీ గోరీ మీద నను ఎగరేయు తెచ్చాను." అన్నాడు మరో కామ్రేడ్ జేబులో జెండా తీసి – వెంకటరెడ్డి మరణంతో కళ్ళు మరిచి "నీ పేరేమిటిరా" నైకి దూకుతూ ఇనస్పెక్టరు.

"చిన వెంకటరెడ్డి"

"దళంలో ఏం చేస్తావు"

"అసిస్టెంటు కమాండర్ను. మీ ఆఫీసులమీద, ఇళ్లమీద వూరి వూరిమీద జెండా లెగరేశాను. మీ ప్రభుత్వ సమాధిమీద జెండా ఎగరవేయడానికి పోస్టాలోచేశాను..." చెప్పుకు పోతున్నాడు క్రోధం కక్కుతూ.

"ఆపు, నోరు మూయ్! నిన్ను కాల్చేస్తా తెలుసా"

"కాల్చరా! ఇదిగో గుండె"

"ఫెళ్ళఫెళ" కాల్చాడు.

"ఎర్ర జం...డా...కు...జై"

ఇలా వాళ్ళిద్దరూ పట్టపగలు వేలాది ప్రజల మధ్య అస్తమించారు. ఆశవాలు కూడ నిజాం పిశాచాలు తీసికెళ్ళారు. ఇది కథకాదు. కవిత్వంకాదు. చరిత్రలో జరిగిన ఒక చెరగని సత్యం.

ఇప్పుడు వాళ్ళ అమ్మ ఏమయిందీ, వాళ్ళన్న ఎలావున్నాడని అడగొద్దు. అది అప్రస్తుతం. ఆ వీరుల పవిత్ర రక్తం పడ్డ స్థలంమీద పెద్ద పెద్ద అరుగు కట్టి, జారిపోళ్లతో ఆ అరుగుపై రెండు సమాధులు గొప్పగా నిర్మించారు ప్రజలు. ఎ